**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 20.09.2017.**

# <u>దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్</u>

విజయవాడ నగరంలో జరిగే దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న ఏర్పాట్లను ది. 20.9.17న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు పర్యవేక్షించి, భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు మరియు భద్రతా పరమైన పలు సూచనలు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఘాట్ రోడ్డు నుండి ఏర్పాటు చేసిన క్యూలైన్లు, బ్యారికేడింగ్‌లు పరిశీలించారు. అలాగే అంతరాలయం, రాజగోపురం వద్ద, ఆలయ చుట్టు ప్రక్కల పరిసరాల్లో జరుగుతున్న భద్రతాపరమైన ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి నిత్యం లక్షల సంఖ్యలో విచ్చేసే భక్తుల భద్రతను దృష్టిలో అవాంఛనీయ సంఘటనలకు, ప్రమాదాలకు చోటుచేసుకోకుండా అదే సమయంలో ట్రాఫిక్ అవాంతరాలకు ఎదురవకుండా శాఖాపరంగా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. విశిష్టమైన రోజుల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో కటాఫ్ పాయింట్లను ఏర్పాటు చేయడం ద్వారా వంతుల వారీగా భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించి రద్దీని క్రమబద్ధీకరించడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ కాంతి రాణ టాటా ఐపిఎస్, లా & ఆర్డర్ 2 డిసిపి డా॥శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

--xx--